ఆర్.ఎస్.మలిక్ మాత్రా దాస్ తరపున భీమ్ సేన్

వర్సెస్

ది స్టేట్ ఆఫ్ పంజాబ్

యూనియన్ ఆఫ్ ఇండియా – మధ్య వర్తి

---

సిహెచ్.హర్బన్ లాల్ తరపున ప్రేమ్ నాథ్

వర్సెస్

ది స్టేట్ ఆఫ్ పంజాబ్

---

రతన్ చంద్ తరపున భీమ్ సేన్

వర్సెస్

ది స్టేట్ ఆఫ్ పంజాబ్

---

కన్వర్ కిశోర్ తరపున సిహెచ్.హన్స్ రాజ్

వర్సెస్

ది స్టేట్ ఆఫ్ పంజాబ్

---

శాంతి సరూప్ తరపున ఆత్మ సింగ్

వర్సెస్

ది స్టేట్ ఆఫ్ పంజాబ్

[హరిలాల్ కానియా, ప్రధాన న్యాయమూర్తి, మోహన్ చంద్ మహాజన్ మరియు చంద్రశేఖర్ అయ్యర్ న్యాయమూర్తులు]

*1950 సంవత్సరపు నిర్బంధ నిరోధక చట్టం , (4) IV, చట్టంయొక్క విభాగం 3(1) నల్ల బజారు నిరోధించుటకై నిర్బంధించుట – గత చర్యల ఆధారంగా నిర్బంధించుట – చట్టబద్ధత – తగినన్ని కారణాలు గురించి నిర్ణయానికి ఉన్న కోర్టుకు గల అధికారం - 1951 , నిర్బంధ నిరోధక చట్టం (సవరణ) ప్రకారం ఏర్పాటైన సలహా మండలి ప్రభావం.*

నిర్బంధనచేసే అధికారి నల్ల బజారును నిర్మూలనకు జారీచేసిన నిర్బంధ ఉత్తర్వులలో కారణాలుగా, నిర్బంధింపబడిన వ్యక్తియొక్క గత చర్యలు చూపించినారనే , ఆ వ్యక్తి గత చర్యల దాఖలాలుచే ముమ్ముందు అట్టి వ్యక్తి నల్ల బజారు వ్యాపారం చేయకుండా నిర్బంధించుట అవసరమని అధికారి దృఢమైన అభిప్రాయానికి వచ్చినారనో , యీ కారణాలవల్ల అట్టి ఉత్తర్వులు చట్టవిరుద్ధమని నిర్ణయించబడదు.

1950 సంవత్సరం నిర్బంధ నిరోధక చట్టం ప్రకారం , నిర్బంధ ఉత్తర్వులు , అధికారి పూర్తి సంతృప్తితో ఇవ్వాలా అన్న అంశం గురించి , నిర్బంధ అధికారి ఇవ్వచూపిన కారణాలు అధికారి సంతృప్తి చెందేలాగున ఉన్నాయా , లేదా అని పరిశీలించుటకు , కోర్టుకు అధికారం లేదు. 1951 చట్ట సవరణ ప్రకారం ఏర్పాటు చేసిన సలహా మండలి న్యాయపరమైనదా అన్న విషయాన్ని తేల్చలేదు. సవరణ చట్టం తరువాత కూడా , నిర్బంద ఉత్తర్వులు ఇచ్చుటకు చాలినంతగా కారణాలు ఉన్నాయా అని పరిశీలించుటకు కూడా కోర్టుకు అధికారంలేదు.

క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి: 1951 సంవత్సరములో క్రిమినల్ అప్పీలు నెం. 45 నుండి 49.

తేదీ 20.08.1951న సిమ్లా హై కోర్టు ఇచ్చిన తీర్పులు మరియు ఉత్తర్వుల పై యీ అప్పీళ్ళు దాఖలైనవి (భండారి మరియు సోని జడ్జిలు) క్రిమినల్ రిట్ కేసులు నెం.46 నుండి 50/1951.

క్రిమినలు అప్పీల్లు 45 మరియు 49కి జై గోపాల సేధి , ఇతనితో (ఆర్ ఎల్ కోహ్లీ మరియు రామకుమార్)

క్రిమినలు అప్పీలు 46కి ఎన్.సి.చటర్జీ (ఇతనితో హర్దయల్ హర్డీ మరియు ఆర్.ఎల్. కోహ్లీ)

పంజాబ్ అడ్వొకేట్ జనరల్ ఎస్. ఎమ్. సిక్రీ (ఇతనితో ఎన్ఎస్ ధోలియా) అన్ని అప్పీళ్లలో రెస్పాండెంట్ తరపున.

భారత అటార్నీ జనరల్, ఎం.సి.సెతల్వాడ్ (యితనితో జి. ఎన్.జోషి) (క్రిమినల్ అప్పీల్ 45 కి మధ్యవర్తి తరపున)

తేదీ 4-10-1951 న తీర్పు వెలువరించినవారు:-

**కానియా, ప్రధాన న్యాయమూర్తి**

# తీర్పు

ఒకే విధమైన ఈ అయిదు అప్పీళ్ళు తూర్పు పంజాబ్ హై కోర్టు తీర్పులపైన వచ్చినవి. కాటన్ పీస్ గూడ్స్ కు సంబంధించి యీ అప్పీలెంట్లు నల్ల బజారు వ్యాపారంతో ప్రమేయమున్నదన్న కారణముచే నిర్బంధ నిరోధక చట్టం క్రింద అప్పిలెంట్లను నిర్బందించడము చట్ట సమ్మతమేనా అన్న వాదన మాముందున్న ప్రధానాంశం, నిత్యవసర వస్తువుల పంపిణీ చట్టం క్రింద పంజాబ్ గవర్నమెంట్ కంట్రోల్ (క్లాత్) ఉత్తర్వులు ప్రకారం బట్టల పంపిణీ చేయు నిమిత్తము "జలంధర్ హోల్ సేల్ (టోకు) బట్టల సిండికేటు ఏర్పాటు అయినది. నిర్ధిష్టమైన వ్యక్తులు ఎవరైతే టోకు బట్టల వ్యాపారంకు లైసెన్స్ కలిగియున్నారో వారు ఒక బట్టల వ్యాపార సముదాయం (కార్పొరేషన్) గా ఏర్పడి , వారి ద్వారా , గవర్నమెంట్ చే నియంత్రించబడిన బట్టలను జిల్లాలో చిన్న స్థాయి పరిమాణము కలిగిన వ్యాపారస్తులకు పంపిణీ చేయబడినది. ఏ స్థాయి పరిమాణము గల వ్యాపారులకు ఎన్నెన్ని బేళ్ళ బట్టలు యివ్వాలో, పంపిణీ నియంత్రణ ప్రకారం , గవర్నమెంట్ వారు ఉత్తర్వులు జారీ చేసినారు , ఒకవేళ లైసెన్స్ కలిగిన చిన్న స్థాయి వ్యాపారస్తులు , వారికి కేటాయించిన బెల్సును, భారత ప్రభుత్వం (ఇండస్ట్రి మరియు పంపిణీ డిపార్ట్మెంట్ వారు) తేదీ . 04.10.1950 తో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం , వారు తీసుకొననిచో, హోల్ సేల్ (టోకు) వ్యాపారం చేయుచున్న వారు అట్టి బేల్సును వేరొక చిన్న స్థాయి బట్టల వ్యాపారికి ఇవ్వవచ్చును. ఈ బట్టల వ్యాపారం టోకు వ్యాపారానికైనా , చిల్లర వ్యాపారానికైనా, ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే అమ్మవలేను , అయితే సిండికేటు (వ్యక్తుల వ్యాపారం సముదాయము) వల్ల బజారులో వ్యాపారం చేయుచున్నట్లు అనుమానము వచ్చినందున , జుల్లుందర్ జిల్లా మేజిస్ట్రేట్ వారు అట్టి చర్యల గురించి , పలుమార్లు హెచ్చరించడమైనది. తేదీ 07.06.1951 జుల్లుంధర్ జిల్లా నిత్యావసర పంపిణీ అధికారి ఉత్తర్వులు ప్రకారం , తన యొక్క ముందస్తు రాత అనుమతి లేకుండా , టోకు (హోల్ సేల్) బట్టల వ్యాపార సముదాయం యొక్క నిర్వహణ ఏజెంట్లు, గడువు లేని తీసుకొనటువంటి బట్టల నిల్వలను అమ్ముటకు వీలులేదు. ఇక నుండి అటువంటి బట్టల నిల్వలు , వారు వ్యక్తిగత చిల్లర వ్యాపారస్తులకు అమ్ముటకు వీలులేదు. కానీ అట్టి నిల్వలు చిల్లర వ్యాపార సముదాయానికి (అసోసియేషన్)కు అమ్ముటకు అనుమతి ఇవ్వబడును , ఇంకా చెప్పబడినదేమంటే ఈ లెటర్ భారత ప్రభుత్వము వారు తేదీ. 04.10.1950 తో జారీ చేసిన క్లాజ్ 5 నోటిఫికేషన్ తో టోకు బట్టల వ్యాపారంకు తీసుకోనటువంటి బట్టలును చిల్లర వ్యాపారస్తులకు గాని, వారి సముదాయమునకు గాని జిల్లాలో అమ్ముటకు ఇచ్చిన అధికారం ప్రకారం సదరు ఉత్తర్వులు (లెటరు) లేదు. ఇంకా చెప్పబడిందేమంటే పత్తి బట్టల నియంత్రణ ఉత్తర్వులు 1950

సంవత్సరములకు మునుపే అమలులో వున్నది. కొంతకాలం బట్టల పంపిణీ నియంత్రణ ఎత్తివేయడమైనది గానీ , ధరమాత్రం ప్రభుత్వ నియంత్రణలోనే ఉండెను. యిదే కాలములో యీ అప్పీల్లెంట్లు మరికొంత మంది ప్రభుత్వం వారు నిర్ణయించిన రేట్ల కంటే ఎక్కువ రేట్లకు బట్టలు అమ్మినారని ఆరోపణ ఉన్నది. పంపిణీ మరియు నియంత్రణ ఉన్న కాలంలో కూడా , నిర్దిష్టశాతం వరకు ప్రభుత్వం తన నియంత్రణలో తీసుకోనప్పటికీ , తయారీ మిల్లులు గవర్నమెంటు నిర్ణయించిన రేటుకే అమ్మడానికి అనుమతించడమైనది. యిది షరతులు లేని బట్టలు అమ్మకంగా చెప్పబడినది. మరియు అప్పుడు , అప్పీలెంట్లు మరికొందరు షరతులు లేని (ఫ్రీసేవ్) బట్టలు నల్ల బజారులో వ్యాపారం చేయుచుండిరి.

అవసరమైన సంఘానికి , లేక అవసరమైన వారికి బట్టలు పంపిణీ చేయుటలో అప్పీలెంట్లు పక్షపాత ధోరణి చూపుతూ వ్యవహరిస్తున్నందున , దీనిని తొలగించేందుకు తేదీ 19-06-1951 దీని జిల్లా మేజిస్ట్రేటు వారు అప్పీలెంట్లను నిర్బంధములోకి తీసుకోమని , నిర్బంధ నిరోధక చట్టం విభాగము 3(2) ప్రకారం ఉత్తర్వులు జారీ చేసినారు. తేదీ 2-7-1951 ని , జలంధర్ జిల్లా మెజిస్ట్రేటు వారు అప్పీల్లెంట్లను జలంధర్ జిల్లా జైలుకు డి.2-7-1951 తేదీ నుండి తేదీ 1-10-1951 తేదీవరకు పంపమని ఆర్డరు చేసినారు. ఆ ప్రకారంగా అప్పీలెంట్లు నిర్బందించబడినారు. నిర్బంధం గురించి తీసుకున్న కారణాలు, వారికి జూలై 6 వ తేదీన ఉదయం ఇవ్వడమైనది. అప్పీలెంట్లు వివిధ ఫర్ములలో మేనేజింగు ఏజెంట్లుగా అయితేనేమి , పార్టనర్స్ గా అయితేనేమీ , లేక ఎంప్లాయీస్ (ఉద్యోగస్తులుగా) అయితేనేమీ ఆఫర్సులలో గాని , కార్పొరేషన్ లో గాని జరిపిన కార్యకలాపములు యివ్వబడిన కారణాలు. 1949 జూన్ నుండి 1950 అక్టోబరు మధ్య కాలంలో పంపిణీలో నియంత్రణ ఎత్తివేసినప్పుడు, అప్పీలెంట్లు జలంధర్ జిల్లా నుంచి చాలావరకు తీసుకున్న బట్టల నిల్వలు నల్ల బజారు ద్వారా అత్యధిక రేట్లకు తరలించారని మరియు 1950 సంవత్సరం అక్టోబరులో తిరిగి నియంత్రణ అమలు చేసిన తర్వాత కూడా, నిత్యావసర వస్తువుల పంపిణీ డైరెక్టర్ ఆదేశాలమేరకు కొద్ది కాలం క్లాత్ అమ్మడంలో నిలుపుదల చేసిననూ , అప్పీలెంట్లు అ కొద్ది వ్యవధిలోకూడా అనగా సదరు ఉత్తర్వులు వాటి అమలు కాలంలోకూడా అప్పీలెంట్లు క్లాతుని విక్రయించారు. ఫర్ములో అప్పీ లెంట్లు పార్ట్ నర్ లుగా వుండి, వారి, వారి చర్యలద్వారా, ఫర్మ మెంబర్లుగా నిర్ణయించిన రేటు కంటే అధిక రేటుకు నల్ల బజారులో ఏజెంట్ ల ద్వారా వివిధ వ్యాపారులకు అమ్మినారన్నది రెండవ కారణం. అపెండిక్స్ ఏ లో ఆ వివరాలు యివ్వబడినవి. అది షరతులులేని క్లాతు అమ్మకాన్ని సూచిస్తుంది. అప్పీలెంట్లు తమ అక్రమ మార్గాలద్వారా న్యాయమైన హక్కుదార్లయొక్క వివిధరకములైన బట్టల నిల్వలు నల్ల బజారులో

అత్యధికరేటుకు తరలించడానికి , వారిని అడ్డుకున్నారన్నది మూడవ కారణంగా ఆరోపించబడింది. యీ కారణాలు అన్నియూ వివరంగా , లోతుగా పరిశీలించే అవసరముందని మేము భావించుటలేదు. అదే విధముగా వేరే కారణాల గురించి కూడా చూడవలసియున్నదని మేము భావించుటలేదు.

అప్పీలెంట్లను నిర్బంధ నిరోధక చట్టంక్రింద నిర్బందించటం చట్ట విరుద్ధమనే కారణముతో తేదీ 9-7-1951 న దీని , ప్రభుత్వానికి వ్యతిరేకంగా , భారత రాజ్యాంగం 226 అధికరణం ప్రకారం తూర్పు పంజాబ్ హై కోర్టులో , ఉత్తర్వులు కోరుచు పిటిషన్లు దాఖలయినవి. జిల్లా మేజిస్ట్రేటు తనకు వచ్చిన నివేదికల ఆధారంగా సంతృప్తి చెంది , అప్పీలెంట్ల నిర్బంధం అవసరం అని భావించి , అప్పీలెంట్ల ఆరోపణలు సవాలు చేస్తూ అప్పీలెంట్ల యొక్క కొన్నిచర్యలు (కార్యకలాపాలు) వివరంగా చూపిస్తూ, ప్రతిగా ఒక ప్రమాణ పత్రం (అఫిడేవిట్) ను దాఖలు చేసినారు. 1951 ఆగస్టు ప్రారంభములో కార్యనిర్వహణ అధికారులు అప్పీలెంట్లు బట్టల వ్యాపారులుగా ఉన్న లైసెన్సును రద్దుపరచినారు. పిటిషన్ లను హై కోర్టు కొట్టివేసినందున, అప్పీళ్లను మా ఎదుట దాఖలు చేసినారు.

1950 సంవత్సరం నిర్బంధ నిరోధక చట్టం , విభాగపు 3 ప్రకారం ఎవరైనా ప్రజల అవసరార్ధం ఉన్న నిత్యావసర వస్తువుల పంపిణీలో పక్షపాత ధోరణి ప్రవర్తించినట్లైతే అటువంటి చర్యను నిరోధించుటకు, కేంద్ర ప్రభుత్వంగాని , రాష్ట్ర ప్రభుత్వముగాని వారి సంతృప్తి మేరకు , అటువంటి వారిని, నిర్బంధం అవసరం అని భావించితే , అటువంటివానిని నిర్బందించమని ఉత్తర్వులు జారీ చేయును, యిటువంటి అధికారము విభాగపు 3(2) లో ఉదహరించిన ప్రకారం జిల్లా మేజిస్ట్రేటుకు ఇవ్వబడినది. అయితే సదరు మేజిస్ట్రేటు జారీ చేసిన నిర్బంధ ఉత్తర్వులు గురించి , వాటి కారణాలను , యితర వివరాలను తన అధికారి అయిన రాష్ట్ర ప్రభుత్వమునకు ఒక నివేదిక రూపంలో యివ్వవలయును.

నిర్బంధ నిరోధక చట్టం విభాగం 3(2) ప్రకారం నల్ల బజారును నిరోధించుటకై జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వులు జారీ చేయవచ్చన్నది నిర్వివాదం. అప్పీలెంట్ల నిర్బంధానికి సంబంధించి , జూన్, 1951 సంవత్సరం ముందు వారి చర్యలు మాత్రమే ప్రస్తావన చేశారని అప్పీ లెంట్ల తరపున వాదించారు. ఇది అభ్యంతరకరమని పరిగణించబడదు. ఎందుచేతంటే అటువంటి కార్యకలాపములు (చర్యలు) కు సంబంధించి, సెక్షన్ లో చూపించిన అవసరమైన సంతృప్తి ఉందా అని ఆరోపించారు.

జిల్లాలో పంపిణీ , అమ్మకం మరియు పీస్ గూడ్స్ ధరలపూర్తి నియంత్రణలోగల లొసుగులకు జిల్లా ఆర్గనైజరు ఒక స్కేలు ఆర్డరు (ధరల హెచ్చు తగ్గుల గురించి సరిచేసే ఉత్తర్వులు) తేదీ

7-6-1951 న జారీ చేసినారనేది తదుపరి వాదన , ఈ ఉత్తర్వుల ప్రకారం సిండికేటుగాని , కార్పొరేషన్ గాని , జిల్లా ఆర్గనైజర్ గారినుండి రాతపూర్వక ఉత్తర్వులు లేకుండా , క్లాతుని అమ్మలేరు. అందువల్ల, ఆ తేదీ తర్వాత యీ అప్పీ లెంట్లకు నల్లబజారుతో , ప్రమేయమున్నదనుటకు వీలులేదు. అందుచేత ఉత్తర్వులు న్యాయసమ్మతం కాదు. యిప్పుడు ఏ విధముగానైనా వారియొక్క లైసెన్సులు రద్దుపరచబడినాయి కాబట్టి, వారు క్లాతు వ్యాపారం చేయలేరు. మరియు వారికి వ్యతిరేకంగా యిచ్చిన నిర్బంధ ఉత్తర్వులు నిరోధించేకంటే, శిక్ష స్వరూపం ఎక్కువగా ఉన్నది. ముమ్మందు ఒక వ్యక్తి అటుల ప్రవర్తించకుండా నిరోధించుటకు , నిర్బంధ నిరోధకచట్టంక్రింద ఉత్తర్వులు యివ్వడం అభ్యంతరకరరీతిగా కనబడుచున్నది. గాక యిది జూన్ 1951 ముందు జరిగిన ఆరోపించే చర్యలుగురించి ఉత్తర్వులు యివ్వడం చట్ట పరిధి దాటి యివ్వటమని వాదన. మండలి ఏర్పాటు వల్ల , తన ఆత్మానుసారం అధికారి యిచ్చిన ఉత్తర్వులు సరియైనదా కాదా అన్నది పరిశీలించే నిర్ణయం , మా దృష్టిలో యిది మా పరిధిలో లేని అంశం. అప్పీలెంట్లకు అందజేసిన కారణాలతో వారి నిర్బంధ నిరోధక చట్టం క్రింద నిర్బంధించవచ్చా అనేది జిల్లా మేజిస్ట్రేటు పరిధిలోని అంశం , యీ కేసులలో , అప్పీలెంట్ల తరపున రెండు వాదనలు లేవనెత్తారు. ప్రభుత్వ పర్యవేక్షణలో జరిగిన బట్టల పంపిణీ మరియు అమ్మకం యొక్క తీరులో ఉన్నటువంటి ఒక లొసుగును , తేదీ 7-6-1951 గా జిల్లా ఆర్గనైజర్ వారి ఉత్తర్వులు సరిచేసినందున , సదరు ఉత్తర్వులు తర్వాత , ఏ అప్పీలెంట్లు కూడా నల్లబజారు వ్యాపారం చేయుటకు అసాధ్యమని ఒక బలమైన వాదన. మేము యీ వాదనను సమ్మతించలేకపోతున్నాం. ప్రారంభంలో యీ ఉత్తర్వులు పరిపాలనాపరంగా కనబడి హెచ్చరించే విధంగా చూపించారు. యిది కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు తేదీ 4-10-1950 క్లాజు 5 నిబంధనలకు విరుద్ధంగా ఉన్నది. యింతే కాకుండా , యీ ఉత్తర్వు అందుకోసం క్లయిమ్ చేసిన ఫలితాన్ని తీసుకురాదు. ప్రభుత్వ ఏజెన్సీల బయటి వ్యక్తులద్వారా తయారీదారులు అధిక మొత్తంలో బట్టలను యిలా సేకరించి అత్యధిక రేటుకు అమ్మవచ్చును. అనగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే ఎక్కువ రేటుకు అప్పీలెంట్ల లైసెన్సులు యిప్పుడు రద్దు కాబడినందున ఎట్టి పరిస్థితులలో కూడా వస్త్ర వ్యాపారం చేయలేరు. అందుచే వారు నల్ల బజారు వ్యాపారంతో ప్రమేయముందునని భయపడవలసినది కాదని రెండవ వాదన. యీ వాదన కూడా మేము సమ్మతించ లేకపోతున్నాం. ఎందుచేతనంటే , బినామీలు పేరుమీద లైసెన్సులు పొందవచ్చున్నది తెలిసిన విషయమే. తిరిగి వీరు లైసెన్సులు జలంధర్ జిల్లాలో లైసెన్సులు పొందలేకపోవచ్చు. వారు వేరే జిల్లాలలో లైసెన్సులు పొందవచ్చు. నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసిన నెల తర్వాత వారి లైసెన్సులు రద్దు అవ్వడం వాస్తవం. యీ కారణం చేత వారు నల్లబజారు కార్యక్రమాలకు పాల్పడడం అసాధ్యమని మేము భావించలేకపోతున్నాం. యిందుకు సంబంధించి ,

జలంధర్ జిల్లా మేజిస్ట్రేటు గారి తేదీ 1-8-1951 గల తదుపరి ప్రమాణ పత్రం (అఫిడేవిటు) నుండి ఒక సారాంశము ఉపయో గకరము. అతను పేర్కొన్నది:

"తేదీ 9-6-1951 తర్వాత షరతులు లేని వస్త్ర విక్రయముకు వేరే మిల్లులకు సంబంధించి నిర్ధిష్ట క్లాతు నిల్వలు విడుదల చేయమని ఉత్తర్వులు జారీ కాబడినవి. యజమానులచే నియమితులైనవారు ఏ పరిణామములోనైనా ఉన్న బట్టలకు చెల్లించక , తీసుకోనిచో, అట్టి క్లాతు తిరిగి షరతులు లేని అమ్మకం కలిగిన మిల్లులకు తిరిగి వచ్చును , తేదీ 31-5-1951 గల లెటరు నంబరు CYC-2/SLM బొంబాయి Textile కమీషనరుగారినుండి ఎంపిక చేసిన బొంబాయి , అహమదాబాద్ లలోని మిల్లులకు వచ్చును. యీ క్లాత్ ఇండియాలోగల ఏ టోకు (హోల్ సేల్) బట్టల వ్యాపారి అయినా, ఎట్టి షరతులు లేకుండా కొనవచ్చును. యిదే కాకుండా , అమ్మవలసిన క్లాత్ పర్మిట్ లేకుండా ఒక జిల్లా నుండి ఇంకొక జిల్లాకు పంపించుకొనవచ్చును.
(మెమో నంబరు 28894 సి.యస్.(ఇ) 50/48791 తేదీ 2-01-1951 జాయింటు డైరెక్టర్ , నిత్యావసర వస్తువుల పంపిణీ మరియు అండర్ సెక్రెటరీ వారు పంజాబు ప్రభుత్వానికి , లూధియానా నిత్యావసర వస్తువుల పంపిణీ జిల్లా ఆర్గనైజరుకు సంబంధించిన మెమోను చూడవచ్చును) నల్ల బజారు ద్వారా లాభాన్ని పొందుటకు కుట్ర పన్నిన వ్యక్తి గత సంస్థలనుండి తిరిగి షరతులు విధించని అమ్మకం క్లాతును కూడా పొందవచ్చును. జిల్లాకు ఏ పరిమాణములో వస్త్రములు దిగుబడి చేయబడినదో అది టోకు బట్టల కొనుగోలు దారు జిల్లా మెజిస్ట్రేటుకు యిచ్చిన సమాచారము. జిల్లా ఆర్గనైజర్ నివేదిక ప్రకారం, అటువంటి క్లాత్ ను కార్పొరేషన్ వారు జల్లంధర్ కు దిగుమతి చేయలేదు. కానీ కార్పొరేషన్ వారు మిల్లులనుండి షరతులు లేని అమ్మకం క్లాతు కొనుచుండేవారని అట్టి బేళ్లను నిర్ధిష్టమైన పరిమాణములో యున్న నాణ్యమైన క్లాత్ బేళ్లలో గల లోటును పూరించుటకు ఉపయోగించి, యీ క్లాత్ నల్లబజారులో మిల్లుల వారితో కుమ్మక్కై విక్రయించే వారనడానికి నమ్మశక్యమైన కారణములున్నాయి. యిదే కాకుండా , రతన్ చంద్ మాత్రదాస్ ఫర్మ్ వారు షరతులు లేని (ఫ్రీ సేల్) అమ్మకం క్లాత్ తో వ్యాపారం చేసేవారని , యింకా కంగరా గురించి , ప్రావిన్సియల్ గురించి ఉంచేందుకు క్లాత్ ని దిగుమతి చేయుచుండేవారని జిల్లా ఆర్గనైజర్ సంతకములతో యున్న జాబితాలు సాక్ష్యముగా ఉన్నవి. చాలా వరకు యీ కోటానుండి నల్ల బజారుకు వెళ్లుచున్నది. అదే విధముగా, మదనగోపాల్ నందలాల్ కంపెనీ ఫర్మ్ పెద్ద మొత్తంలో షరతు విధించని అమ్మకం క్లాత్ వ్యాపారం చేయుచున్నారు. యీ వ్యవహారము జతపర్చబడిన జాబితానుండి సాక్ష్యముగా ఉన్నది. కార్పొరేషన్ సెక్రటరీ , శాంతి సరూప్ హరి చంద్ బింద్రాఖాన్ ఫర్ములో పార్టనర్ వాస్తవం అని

అంటున్నారు. నా మెమో తేదీ 31-7-1951 కు ప్రతిగా జిల్లా ఆర్గనైజర్ తన మెమో నెం.6306/6734-M/CT/DO 7, తేదీ 1-8-1950 తో యిచ్చిన నివేదిక ప్రకారం , వారు అట్టి షరతులులేని అమ్మకం క్లాత్ ను పొంది యిష్టా నుసారం నల్ల బజారులో అమ్మినారు. జలంధర్ టోకు బట్టల కార్పొరేషనుకు గాని , మిగతా టోకు బట్టల వ్యాపారస్తులకుగాని రతన్ చంద్ మాత్రా దాస్ మరియు మదన గోపాల్ నందా లాల్ & కంపెనీ వారు ఫ్రీ సేవ్ క్లాత్ ను మిల్లుల నుండి పొందుటకు పూర్తి స్వేచ్ఛ ఉన్నది".

అప్పీలెంట్లను నిర్బంధించే ఉత్తర్వులు జులై 2వ తారీఖు ఉత్తర్వులు మాత్రమేనని , సదరు ఉత్తర్వులలో నిర్బంధ నిరోధక చట్టంలోని ఏ ఒక్క విభాగం (సెక్షన్) నిరూపించలేదని , నిర్బంధ అధికారి పూర్తి సంతృప్తి మేరకే యిచ్చారనడానికి ఏమీలేదని అప్పీలెంట్ల తరపు తదుపరి వాదన. జూన్ 19 వ తారీఖు తో గల ఉత్తర్వులు ఏ ఒక్క అప్పీలెంటుకు చూపించలేదని , అట్టి ఆర్డరు కూడా అప్పీలెంట్లకు యివ్వలేదని , అందుచేతను నిర్బంధ ఉత్తర్వులు చట్ట విరుద్ధం. యీ వాదనలు నిర్బంధించబడినవారి ప్రమాణ పత్రాలలో వినిపించకుండా , వారి బంధువుల పత్రాలలో యీ వాదనలు చేశారు. వీరు తమ పత్రాలలో స్వయంగా తెలుసునని , చూపించలేదు. వీరికి వచ్చిన సమాచారం మేరకు అప్పీలెంట్ల తరపున ప్రమాణపత్రములు దాఖలైనవి. గాని వాటిలో సమాచారము ఏ విధముగా సేకరించారన్నది బహిర్గతము చేయలేదు. యిందుకు వ్యతిరేకముగా , జూన్ 19వ తేదీగల జిల్లా మెజిస్ట్రేటు వారి ప్రమాణ పత్రములో ప్రతి నిర్బంధదారునియొక్క కారణాలు పూర్తిగా వివరించడమైనది. యీ పిటిషన్లు నిర్బంధ ఉత్తర్వులు అమలు (సర్వీస్) చేసిన వారం రోజులలోపే కోర్టు ఉత్తర్వులు కోరి దాఖలైనందున , జిల్లా మెజిస్ట్రేటు ఇచ్చిన స్టేటుమెంట్ల యొక్క ఖచ్చితత్వాన్ని సంకోచించుటకు ఏదైనా కారణమున్నదని మేము భావించడంలేదు. మా దృష్టిలో నిర్బంధ ఉత్తర్వులుపైని తీసుకున్న యీ కారణంతోగల దాడియందు ఎట్టి పస లేదు. అందుచేత ఆ కారణమున నిర్బంధ ఉత్తర్వులు చట్ట విరుద్ధమని నిర్ణయించలేము. యీ కారణాలపైనే హై కోర్టు తీర్పుపైని అటాక్ చేశారు. యీ వాదనలను మేము సమ్మతించలేకపోతున్నాం. అప్పీల్లు విఫలమైనవి.

అప్పీలెంట్ల లో ఒకరు కార్పొరేషన్ సెక్రటరీ యింకొకరు ఒక ఫర్ములో సేల్సుమెన్ మరియు గుమాస్తా. వీరు నల్ల బజారు వ్యాపారం చేయరని , వాటితో ప్రమేయముండదని వీరి తరపున వాదన. జిల్లా మెజిస్ట్రేట్ ప్రమాణ పత్రములు బట్టి లేవనెత్తిన యీవాదన సమ్మతించలేకపోతున్నాం. సెక్రటరీ లేక క్లర్కుకు అదనంగా తీసుకురావడానికి కారణం వారి , వారి హోదాలను బట్టి , వారి యాజమానుల నల్ల బజారు చర్యలలో చురుకుగా పాల్గొంటున్నారని , వారే స్వయంగా నల్ల బజారు వ్యాపారంతో

ప్రమేయమున్నదని అక్కడ లేవనెత్తారు (చూపించారు ). అప్పీలెంట్లకు సంబంధించి యీ వివరాలు (విషయములు) యింక యితర విషయాలు వివాదాస్పదమైనచో , యిందుగురించి సలహా మండలి నిర్ణయించును. ఆ స్టేట్ మెంట్ల నిజ నిర్ధారణకు తలెత్తే ప్రశ్న , కోర్టు నిర్ణయం పరిధిలోనిది కాదు. హైకోర్టు తీర్పుపైని తీసుకున్న అన్ని వాదనలు విఫలమైనందున , అన్ని అయిదు అప్పీల్లు కొట్టివేయబడినవి.

అప్పీల్లు కొట్టివేయబడినవి.

ఆర్.యస్.నారుల = అన్ని అప్పీళ్లలో అప్పీలెంట్ల తరపు ఏజెంటు

పి.ఏ.మెహతా = రెస్పాండెంటు మరియు మధ్యవర్తి తరపు ఏజెంటు